
# నేను రచయితనుకాను

కొల్లూరు కోటేశ్వరరావు




అరుపులకో ఫుల్‌స్టాప్ పడింది. ఆమె నా వేపు కృతజ్ఞతగా చూసింది. ముసలావిడ తనను 'సపోర్ట్' చేసినందుకు నావేపు మెచ్చుకోలుగా చూసింది.

అది చాలు! నేను వాళ్ళదగ్గర 'స్కోర్' అవడానికి!...

పెట్టెలూ, అవీ సర్దుకున్నాక, ముసలావిడని "ఎక్కడికెళ్తున్నారు?" అని అడుగుదామనుకున్నాను. కాని ముసలావిడే నన్నడిగింది.

"హైదరాబాద్ వెళ్తున్నాం నేనూ, మా ఫ్రెండూ..." అన్నాను.

ముసిలావిడ మా ఫ్రెండు - అదే గోపీ - వేపు చూసింది. బెర్త్ మీద హాయిగా పడుకున్నాడు.

"మీరెంతవరకండీ?" అనడిగేను, హైదరాబాదే అయితే బాగుణ్ణనుకుంటూ.

"విజయవాడ బాబూ!"

"ఆహాఁ"

"హైద్రాబాద్ దేనికి? ఉద్యోగానికా?"

"కాదండీ!... ఆడిట్ పనిమీద..." ఆవిడకి వివరంగా చెప్పినా అర్థంకాదేమోనని, వివరించి చెప్పలేదు.

"ఆహాఁ" మరేం మాటల్లేవు.

ఆఅమ్మాయి నాయెదుటిసీట్లో కూర్చుని కిటికీలోంచి బయటికి చూస్తోంది. నేను కూడా కిటికీలోంచి బయటికి చూస్తూ మధ్య మధ్య పెట్టెలోకిదృష్టి సారిస్తున్నాను. అందుక్కారణం అమెవేపు దొంగచూపులు చూడాలని తప్పితే మరేం ఉద్దేశాలు లేవు.

ఆ అమ్మాయికూడా నావేపు చూస్తోందనీ కానీ నా చూపుల్తో తన చూపులు కలవకుండా జాగ్రత్తపడుతోందని నా అనుమానం!

ముసలావిడ కూర్చునే నిద్రపోతోంది.

"మీరిక్కడ పడుకోండి. నేనింకోదగ్గర కూచుంటాను కావలిస్తే..." ఏదో పెద్ద త్యాగానికి సిద్ధపడుతున్నవాడిలా లేచి నిలబడి అన్నాను.

ఆవిడ నన్ను బలవంతంగా కూర్చోపెట్టేసింది. నిజానికి ఆసీటు మారితే, మరి ఆ అమ్మాయిని ఎదురుగా చూసే అవకాశం రాదులేదు. తర్వాతగానీ, నాకా ఆలోచన తట్టలేదు నన్ను నేను రెండు తిట్టుకుని, ముసలావిడని నాలుగుసార్లు మనసులోనే మెచ్చుకుని, సర్దుకుని కూర్చున్నాను.

ఏదో స్టేషన్ వచ్చింది ముసిలావిడ కళ్ళు తెరిచింది.

"బాబూ! యిక్కడెక్కడేనా కాస్త చల్లని మంచినీళ్ళు దొరుకుతాయేమో!... తెచ్చిపెడ్తావూ..." అనడిగింది.

"అలాగే..." అని మరచెంబు అందుకుని రైలుదిగేను.

కావాలనే రైలు కదుల్తుండగా పరిగెత్తుకునివచ్చి యెక్కేను. ఆ అమ్మాయి మనసులో ఎటువంటి భావాలు కదలాడుతాయో అన్న భావనకలిగే, అపనిచేసేను. నేనాశించినట్టుగానే ఆ అమ్మాయి కిటికీలోంచి నావేపే చూస్తోంది. రైలు కదుల్తున్నా నేను యెక్కనందుకు ఆమె యెంతో బాధపడుతున్నట్లుగానూ, యింకేదోలాగానూ చూస్తున్నట్టనిపించింది నాకు.

మరచెంబు ముసిలావిడ చేతిలో పెట్టేను. 'మ్మానాయనే!' అందావిడ.

ఆ అమ్మాయివేపు గర్వంగా చూసేను ఆమె చూపుల్లో ఏదో నిశ్చింతా, తృప్తీ కనిపించేయి. నేను రైలు అందుకోగలిగినందుకేనేమో? అనుకున్నాను.

ఇంతలో గోపీగాడు లేచేడు. బెర్త్ మీద నుండి కిందికి దిగేడు. "ఎక్కడవరకు వచ్చేం?" అనడిగేడు, కళ్ళు అదోలా తిప్పుతూ.

వాడు నేను పడుతున్న తాపత్రయాన్ని గాని గమనించలేదుకదా? అని అనుకున్నాను.

"సామర్లకోట దాటేం..." అన్నాను ముభావంగా. కానీ ఆ భావాన్ని బయటికి

కనిపించనీయకూడదని కిటికీలోంచి బయటికి చూడసాగేను.

వాడు నా పక్కనే కూర్చుని, సిగరెట్ ముట్టించేడు. ఓ అయిదు నిముషాలు కూర్చుని, ఉన్నట్టుండి లేచేడు.

"మేడమ్! కొంచెం పక్కకి జరుగుతారా?" అన్నాడామెతో.

ఆమె చురుగ్గా చూసింది వాడివేపు.

"పెట్టెలో టవలూ, సబ్బూ తీసుకోవాలి..."

ఆమె అవతలి వేపుకి జరిగింది. నాకు వాడి ప్రవర్తన ఏ మాత్రం నచ్చలేదు. కావాలనే సినిమా డైలాగులు వల్లించేడు. అందుకు ఆమెకి కోపం వచ్చింది. వీడు భయపడి ఏవో అతకని మాటలు చెప్పేడు. వీడి వెధవాలోచన్లు నాకు తెలియకనా? ... కానీ ఆశ్చర్యమేమిటంటే ... ముసిలావిడ ఏం అనుకున్నట్టుగా కనిపించలేదు నా మట్టుకు...ఒకవేళ నన్నూ, నా మంచితనాన్నీ చూసి, యీ వెధవ అకతాయితనాన్ని క్షమించి ఉంటుందేమో!

వాడు పెట్టె తెరిచి, టవలూ సబ్బూ తీసుకుని బాత్‌రూం కెళ్లాడు. ఆమె మళ్లీ ఇటువేపువచ్చి కిటికీలోంచి చూడసాగింది. ఆమె ముఖంలో ఏవో విచార రేఖలు తొంగి చూస్తున్నట్టుగా అనిపించింది నాకు.

బహుశా గోపీగాడి మాటలవల్ల బాధపడిందేమో! ... వెధవని ఆ చెంపా, యీ చెంపా వాయించి కాళ్లమీద పడెయ్యాలనుకున్నాను. లేదా 'ఏమండీ! మా వాడి ప్రవర్తనని గురించి, వాడి మాటల్ని గురించి బాధపడకండి...వాడిలాటి వాళ్లకి ఎంత చదువుకున్నా మంచి సంస్కారం ఎలా అలవాటవుతుంది? ఆ ఇడియట్ తరపున నన్ను క్షమించండి"



అన్నైనా కనీసం కోరుకోవాలనుకున్నాను.

కానీ — ఎందుకో అలా చేయలేకపోయాన్నేను.

ఇంతలో వాడు బాత్‌రూం నుండి వచ్చేడు. ట్రిమ్‌గా ఉన్నాడు. యీసారి వాడు రాగానే ఆమె యివతలవేపు జరిగింది.


నాకెందుకో సంతోషమనిపించింది. అలాటి వెధవలకి వేరే తిట్లక్కర్లేదు కొట్టనక్కర్లేదు. వాళ్లవేపు చూసే చూపులే చాలు' వాళ్లని దహించి వేయడానికి! చెప్పుతో కొట్టినట్టే అవుతుంది. ఆమె వాడివేపు చూసిన చూపులో వాడిపట్ల ఆమెకున్న అసహ్యం, కోపం, నిర్లక్ష్యం స్పష్టంగా నా కళ్లక్కనిపించాయి.

ముసలావిడ గాఢ నిద్రలో ఉన్నట్టుంది. ఎందుకంటే ఇంతకు ముందు నేను అటునుంచి యిటు కదిలినా, వెనకసీట్లో ముసలతను దగ్గినా కళ్లు తెరిచి చూసేది. హాయిగా నిద్రపోతున్న ఆవిడని చూడగానే నాకూ నిద్ర పోవాలనిపించింది.

యీ హైద్రాబాద్ ప్రయాణమంటే యింతే! మా ఊరినుండి యీ ఎక్స్‌ప్రెస్‌ని అందుకోవాలంటే రాత్రి రెండు గంటలకే స్టేషన్‌లో ఉండాలి. అంటే రాత్రికి నిద్ర త్యాగం చేయాల్సన్నమాట!

రైలెక్కిన దగ్గర్నుంచి యిప్పటివరకు ఆపుకోగలిగాను కానీ, యిప్పుడు మరి నిద్ర ఆపుకోలేకపోయేను.

"నేను పడుక్కున్నాక యీ వెధవగానీ, ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తే?... అమ్మో! యింకేవన్నా వుందీ?...వీడివల్ల నా పరువు కూడా పోతుంది...యెలారా భగవంతుడా?.."




అనుకుంటూ బెర్తెక్కి ఏదో ఆలోచించసాగేను.

నా ఆలోచనల్లో నేనుండగానే. నిద్ర మబ్బులా కమ్మేసింది. మరి నాకు తెలివి రానంతగా నిద్ర పట్టేసింది.

* * *

మళ్లీ తెలివొచ్చేసరికి, రైల్లో వెలుతురు బాగా తగ్గినట్టనిపించింది. టైమ్ చూసుకున్నాను. బాప్‌రే!...అయిదున్నరయింది.

ఇంకేముంది? విజయవాడ వచ్చేసుంటుం దీపాటికి!

గాభరాగా బెర్తుమీదనుండి కిందికి దిగేను. గోపీగాడూ. ఆమే ఏవో మాట్లాడుకుని నవ్వుకుంటున్నారు. ముసలావిడ లేదు. బాత్రూం కెళ్లినట్టుంది.

ఆమె నావేపు చూసి పలకరింపుగా నవ్వింది.

నాకు అది సంతోషంగానే అనిపించినా, ఆమె వాడితో మాట్లాడడం మాత్రం ఎందుకో నచ్చలేదు. ఆమె నా కిష్టంలేని పనేదో చేస్తున్నట్టు ఫీలయేను.

నేను ఆమెని అంతగా పరిశీలిస్తున్నానా?.. అయినా ఆమె ఎవరితో మాట్లాడితే నాకేం? నాకసలు ఏమవుతుందని?...

అలా సరిపెట్టుకుందామనుకున్నా, నా మనసులో అలజడి మాత్రం తగ్గలేదు. నా సొత్తుని ఎవరో ఎత్తుకుపోతున్నట్టు ఫీలవసాగేను.

'ఒరే! నీ కథలంటే ఆమెకి చాలా యిష్టంట...నీ కథలన్నీ ఆసక్తిగా చదువుతుంది." అన్నాడు.

"థాంక్స్!" కృతజ్ఞతగా చూస్తూ అన్నాను.

ఆమె నన్నూ నా కథల్నీ "లైక్" చెయ్యడం నాకెంతో సంతోషమనిపించింది. కానీ వాడు ఆమెని ఏకవచన ప్రయోగం చేయడం నేను ఏంతమాత్రం 'లైక్' చెయ్యలేక పోయేను.

వాళ్లిద్దరూ అంతగా సన్నిహితులయేరా? మొదట ఆమె వాడిని చూసిన చూపు నాకిప్పటికీ గుర్తే! ... అటువంటి...ఆమె! వాడితో మాట్లాడుతూ, పగలబడి నవ్వడం నాకేమిటోలా అనిపించింది... వీడేదో వశపన్నిమత్తుని కలిగించి ఉంటాడు. ఆమె వీడి ఆకర్షణశక్తికి లోనై ఉంటుంది.

అదే వీడిలోని టెక్నిక్!... ఎటువంటి వారినైనా తనమాటల్తో వశపర్చుకోగలిగే

శక్తి పీడికుంది ... ఆశక్తి కథలలో తప్ప, నిజజీవితంలో నాకు అణుమాత్రమైనా లేదు. ఉంటే ఎంతోమంది అమ్మాయిల్ని నాచుట్టూ తిప్పుకునుండేవాణ్ణి కానూ?

"కొత్తకథలేమైనా రాసేరా?" ఆమె అడిగింది.

"ఏవో రాస్తున్నానండి ... ఇంకా అచ్చు కావలసినవి రెండు మూడు పత్రికలలో ఉన్నాయి..." గర్వాన్ని అణచిపెట్టి అన్నాను.

"మీ పడబోతున్న కథగురించి చెప్పండి" ఆసక్తిగా అడిగిందామె.

నాకథగురించి ఆమె కుతూహలాన్ని ప్రకటించడం నాకు చాలాహాయినికలిగించింది. కథ వినిపించసాగేను. ఆమె కుతూహలంగా వింటోంది ఆ ప్రేమకథని. కథ చెప్తున్నంత సేపూ ఆమె నా కళ్ళలోకి ఆసక్తిగా చూస్తూనే ఉంది. అలా చూస్తున్నపుడు నాలో ఏదో అలజడి రేగింది. తత్ఫలితంగా ఒకసీక్వెన్స్ ముందరా, రెండోసీక్వెన్స్ చివరా...యిలా గందరగోళంగా తయారైంది ఆమెకూడా నావేపు ఆశ్చర్యంగా చూసింది, ఇదేంకథన్నట్టు ?...అప్పటికిగాని నన్ను నేను సర్దుకుని, కథ పూర్తిచేయలేక పోయేను.

గోపీగాడు మధ్య మధ్య తన ఉనికిని తెలియచేయడానికేనా అన్నట్టు దగ్గడం, తుమ్మడం లాటివి చేసేడు. ఆమె వాడిని గురించి అసలు పట్టించుకోలేదు, కథ పూర్తయేవరకూ. కథ చివర్న హీరో, హీరో యిన్తో తనామెని ప్రేమిస్తున్నట్టుగా చెప్పే సీక్వెన్స్ గమ్మత్తుగా రాసేను. ఆ సీక్వెన్స్‌ని యధాతథంగా చెప్పేక, ఆమె చాలా మెచ్చుకుంది.

"చాలా బాగా రాసేరుకదూ?" అని గోపీని కూడా అడిగింది.

అవునన్నట్టుగా తలూపేడు. కానీ ఏం మాట్లాడలేదు. నిజానికి ఆ కథ రాస్తున్నపుడు ఎలా ముగించాలా అని తన్నుకు చచ్చేను. వాడు ఇలా ముగింపుని సూచించేడు "నువ్‌కూడా కథలురాయగలవురోయ్..." అని వాణ్ణి ఉబ్బేసి, ఆ ముగింపురాసేను. "అది నేను చెప్పిందేనండీ..." అని యిప్పుడెక్కడనేస్తాడోనని, ఆమె వాడినికూడా మెచ్చుకుంటుందని చాలా భయపడి చచ్చేను. కాని వాడేం అననందుకు ఎంతో సంతోషించేను. "టైమెంతయిందండీ?..." నన్నడిగింది.

వాడిదగ్గర వాచీ ఉన్నా నన్నే అడగడం, నాకో ప్రత్యేకతని ఆపాదిస్తున్నట్టేకదా మరి?

"పావుతక్కువ ఆరు" అన్నాను.

"యిక విజయవాడ వచ్చేస్తుంది..." అని లేచి ఆమె సామాన్లు సర్దుకోసాగింది.

అప్పుడు ఆమె పైట జారి కిందపడింది. నేను మర్యాదస్తుడిలాగా, మరోవేపు తిరిగి కూర్చున్నాను. గోపీగాడు మాత్రం ఆమెవేపే చూస్తున్నాడు.

పదిహేను, యిరవై సెకండ్ల తర్వాతే మళ్ళీ ఆమె ముఖంలోకి చూసేను. ఆమె ముఖంలో గోపీపట్ల అసహ్యభావం కనబడుతుందని నేనూహించేను. కానీ అటువంటిదేమీ జరగలేదు. ఆమె మామూలుగానే మాట్లాడసాగింది.

ఇంతలో ముసిలావిడ బాత్రూం నించి వచ్చింది. "అమ్మాయ్! సామాన్లన్నీ సర్దేసినా? వచ్చేదే విజయవాడ" అని కంగారు పెట్టేసింది.

నేను నవ్వుతున్నాను. బాత్రూంలోకి ముఖం కడుక్కుని వచ్చేసరికి, అరైంది. సామాన్లు తలుపు దగ్గరికి చేరవేసుకుంటున్నారు ఆవాళ్ళిద్దరూ. నేను కూడా వాళ్ళకి సాయం చేసేను. నన్నుచూసి గోపీగాడు కూడా సాయం చేయసాగాడు.

పెట్టెని చేరవేస్తున్నపుడు కావాలనే ఆమె చెయ్యిపట్టుకున్నాను—ఆ పని కాకతాళీయంగా జరిగిందనిపించేలాగ.

ఆమె నా ముఖంలోకి చూసింది. కానీ ఆ ముఖంలో ఏ విధమైన కోపంగాని, అసహ్యభావం కానీ లేవు. పైగా నన్నుచూసి నవ్వింది. నన్నునేనే మరిచిపోయేలా చేసింది ఆ నవ్వు. ఆ తర్వాతేం చేయాలో నాకు తోచలేదు. చెయ్యి వదిలేసి, 'సారీ!' అన్నాను.

విజయవాడలో రైలాగింది.

వాళ్ళిద్దరూ కిందకి దిగిపోయేరు. అక్కడ ఇరవై నిముషాలకి పైగా ఆగుతుంది. మేం కూడా ప్లాట్‌ఫారం మీదకి దిగి, నిలబడ్డాం. వాళ్ళ సామాన్లకని, పోర్టరుతో బేరం కుదిర్చేను. వాళ్ళు వెళ్ళడానికి సిద్ధమవుతూ, "మరి మేం వెళ్తామండీ" అని ఆమే, "వెళ్తాంబాబూ!" అని ముసిలావిడా అన్నారు.

"అలాగేనండీ" అన్నాన్నేను.

"అలాగే విజయవాడిపారొచ్చినప్పుడు తప్పకుండా కలుస్తాను" అన్నాడు వాడు.


"తప్పకుండా" అందామె నవ్వుతూ. అప్పుడామె కళ్లలో ఏవో మెరుపులు కనిపించేయి.

తర్వాత వాళ్ళిద్దరూ బయటికెళ్ళిపోయేరు. మేమిద్దరం కాంటీన్లో కూర్చున్నాం, "టిఫిన్ తీసుకుందామా?" అనడిగేను.

"నాకేంవద్దు. మేం రైల్లో ఉన్నాం యిందాక" అన్నాడు.

ఆమెతో టిఫిన్ తినడమే గొప్పగా ఫీలవుతున్నట్టున్నాడు. అది నాకు చెప్పాలని ఎదన పిడికి!

నేనొక్కడ్నే టిఫిన్ తీసుకున్నాను. కాఫీ



మాత్రం అరకప్పు తాగేడు. రైలెక్కి మా సీట్లలో కూర్చున్నాం. వాడేమైనా చెప్తాడేమో —ఆమె గురించి—అనుకున్నాను. కాదు కాదు. ఆశించేను. కానీ అదేం జరగలేదు. అసలంతట తనే ఏ సంగతేనా చెప్పే అలవాటుంది పిడికి! ఆ సంగతి తెలిసే అడగలేదు నేను. పైగా అడిగితే మరింత "ఫోజు" కొడతాడు కూడా.

అదీకాక ఆమె గురించి అడిగితే – "నీకేం మిటా యింటరెస్ట్ ?" అని వాడు అడగడం ఖాయం. అప్పుడు నేను నా ఉబలాటం అణుచుకోలేక చావాలి.

అందుకే నే నడగలేదు.

అయితే వాడుకూడా ఏం చెప్పలేదు!!

* * *

ఇది జరిగి ఆర్నెల్లు దాటింది. ఆఫీస్ పనిమీద గోపీని విజయవాడ పంపించేను. అది చాలా ముఖ్యమైంది. అందుకే వెళ్ళిన తర్వాత ఏం జరిగిందీ టెలిగ్రామ్ యిమ్మన్నాను. అన్నట్టుగానే టెలిగ్రామ్ యిచ్చేడు.

మర్నాడే వాడిదగ్గర్నుంచి ఉత్తరం కూడా వచ్చింది.

వాడిదగ్గర్నుంచి ఉత్తరం వస్తుందని నే

## నేను రచయితనుకాను

హించలేదు. ఉత్తరం తెరిచేను:

"ఒరేయ్ !

ఆర్నెల్ల క్రిందట రైల్లో మనతో అమ్మాయి. దాన్తోపాటు ఓ మనిషి ఎదు రయ్యేరు...గుర్తుందా?...ఉండేవుంటుందిలే! రాస్తూఉండు...

నిన్న రాత్రి రూములో ఒంటిగా ఉంది. ఎందుకల్లో కోరికగా ఉంది. ఆపుకోలేక పోయేను. ఖరీదైన అందాన్ని కొనుక్కుందికి టాక్సీలో బయల్దేరేను. [బోరు కొడుతోందా ఏం చేస్తాం?... సినిమాటిక్‌గా ఉత్తరాలు రాయడం నీ సహవాస దోషంవల్లే వచ్చింది.]

టాక్సీ ఓ యింటిముందాగింది. వాడి చేతిలో లుయిదు రూపాయల నోటు పెట్టి, లోపలకెళ్ళేను.

లోపల చీకటిగా ఉంది. ఎవరో కూర్చుంది.

"ఎవరు కావాలి బాబూ?" అనడిగింది.

"ఎవరో ఒకరు..." డైలాగు బాగుంది కదూ ?

"రండి..." ఆ గొంతెక్కడో విన్నట్టుగా గుర్తు.

క గదిముందు ఆగిందామె. నేనా గదిలోకి వెళ్ళేను. లోపల అందమంతా వెదజల్లుతూ 'ఆమె' మంచంమీద కూర్చుంది.

"మీరా?" అంది ఆశ్చర్యంగా.

"మీరనుకోలేదు..." తడబడుతూ, ఎందుకో సిగ్గుగా కూడా అన్నాను.

"నేనని తెలిస్తే రాకపోయేవారా?" దగ్గ రగా వస్తూ అంది.

"ఎందుకురానూ?... వస్తాను మాటిస్తే నుగా..." అన్నాను చేతులు ఆమెచుట్టూ వేసి).

"ఆహా...భలే వారు..." నవ్వి మాటాడ దాన్నికవకాశం లేకుండా చేసేను.

ఆ తర్వాత ఆమె చేతులు నా చుట్టూ పెనవే.........

ఇక రాయడం— అనవసరమనిపించి, ఇంత టితో ముగిస్తున్నాను.

తా. క. :— నువ్వు రచయితవి కావంటి... సారీ ! గోపి."

ఉత్తరం మడిచి డ్రాయర్లో వేస్తూ— "నిజమే! నేను రచయితను కాను." అను కోకుండా ఉండలేకపోయా నెందుకో !




Shilpi SC-2A/76 tel